

ఎమ్మెల్సీ బండ ప్రకాశ్‌కు పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న కొట్టాల యాదగిరి

## మాజీ మంత్రి, ఎమ్మెల్సీకి నూతన సంవత్సర శుభాకాంక్షలు

గజ్వేల్‌అర్బన్, జనవరి1: మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు, ఎమ్మెల్సీ బండ ప్రకాశ్‌ను బీఆర్‌ఎస్ లీగల్ సెల్ నాయకుడు, ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొట్టాల యాదగిరి కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. హైదరాబాద్‌లో వారిని కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి కొత్త ఏడాది శుభాకాంక్షలు తెలిపారు.



మాజీ మంత్రి హరీశ్‌రావుకు శుభాకాంక్షలు తెలుపుతున్న కొట్టాల యాదగిరి

## కేటీఆర్‌ను కలిసిన బీఆర్‌ఎస్ నాయకుడు

చేర్యాల, జనవరి 1: బీఆర్‌ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్‌ను చేర్యాల పట్టణ బీఆర్‌ఎస్ యూత్ ప్రధాన కార్యదర్శి పచ్చిమడ్ల సాయికిరణ్‌గౌడ్ సోమవారం కలిశారు. ఈ సందర్భంగా కేటీఆర్‌కు సాయికిరణ్ పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.



కేటీఆర్‌తో యూత్ నాయకుడు సాయికిరణ్‌గౌడ్





హైదరాబాద్ బీఆర్‌ఎస్ భవన్‌లో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి, సిరిసిల్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల తారకరామారావును కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న జహీరాబాద్ ఎంపీ బీబీపాటిల్, జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర రెడ్డి, నాయకులు మఠం భిక్షపతి తదితరులు

# దుబ్బాక ప్రజలకు రుణపడి ఉంటా



మసీద్‌లో చిన్నారులతో దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి

రాయపోల్ జనవరి 1: కత్తిపోట్లకు గురై ఆపరేషన్ చేసుకొని ఆపదలో ఉన్నప్పటికీ, తన గెలుపు కోసం కృషి చేసిన దుబ్బాక నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి అన్నారు. సోమవారం నూతన సంవత్సరం సందర్భంగా దుబ్బాక మండలం దొమ్మాట చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలో లేమని కార్యకర్తలు, ప్రజలు నిరుత్సాహం చెందాల్సిన అవసరం లేదని, తాను నిరంతరం ప్రజల మధ్య ఉంటూ, మీ కష్టసుఖాల్లో పాలుపంచుకుంటానన్నారు. పార్టీలకతీతంగా గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా ముందుకెళ్తామన్నారు. సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రజలు సహకారం అందించాలన్నారు. అనంతరం మసీద్‌లో ముస్లిం పిల్లలతో మాట్లాడి వారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ పూజితావెంకట్‌రెడ్డి, ఎంపీటీసీ మోహన్‌రావు, జిల్లా కో–ఆప్షన్ సభ్యుడు సయ్యద్ రహీం, ఉమ్మడి బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు దారా సత్యనారాయణ, బీఆర్‌ఎస్ నాయకులు నర్ర రాజేందర్, సత్యం, స్టీవెన్ రెడ్డి, ఖలీలుద్దీన్ తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే పల్లాను కలిసిన బీఆర్‌ఎస్ నాయకులు

చేర్యాల, జనవరి 1: జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డిని బీఆర్‌ఎస్ నాయకులు సోమవారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా వారు ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి, చేర్యాల పట్టణం, మండలంలో కొనసాగుతున్న వివిధ అభివృద్ధి, పెండింగ్ పనులు తదితర అంశాలపై చర్చించారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో సర్పంచ్‌ల ఫోరం మండలాధ్యక్షుడు పెడుతల ఎల్లారెడ్డి, బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు ముస్త్యాల బాల్‌నర్సయ్య, బీఆర్‌ఎస్ యూత్ నాలుగు మండలాల అధ్యక్షుడు శివగారి అంజయ్య, మాజీ సర్పంచ్ సూటిపల్లి బుచ్చిరెడ్డి, పచ్చిమడ్ల సాయికిరణ్‌గౌడ్, చిమ్మి తదితరులున్నారు.



ఎమ్మెల్యే పల్లాను కలిసిన చేర్యాల బీఆర్‌ఎస్ నాయకులు



రాష్ట్రస్థాయి నెట్‌బాల్ పోటీల్లో కాంస్య పతకం సాధించిన మెదక్ ఉమ్మడి జిల్లా జట్టును అభినందించిన జిల్లా అసోసియేషన్, పీఈటీలు

## రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ చాటిన ఉమ్మడి జిల్లా జట్టు

గజ్వేల్‌అర్బన్, జనవరి1: రాష్ట్రస్థాయి జూనియర్ నెట్‌బాల్, ఫాస్ట్ 5నెట్‌బాల్ పోటీల్లో మెదక్ ఉమ్మడి జిల్లా బాలికల జట్టు రెండు కాంస్య పతకాలు సాధించినట్లు నెట్‌బాల్ జిల్లా అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రంజిత్ కుమార్ తెలిపారు. డిసెంబర్ 30 నుంచి జనవరి 1వ తేదీ వరకు నల్లగొండ జిల్లాల్లో జరిగిన జూనియర్ రాష్ట్రస్థాయి నెట్‌బాల్ టోర్నీలో మెదక్ బాలికల జట్టు రెండు కాంస్య పతకాలు సాధించిందని, నెట్‌బాల్‌లో ఒక కాంస్యం, ఫాస్ట్ 5నెట్‌బాల్‌లో మరో కాంస్యాన్ని సాధించినట్లు రంజిత్‌కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా కాంస్య పతకం సాధించిన జట్టు క్రీడాకారులను సోమవారం ప్రెసిడెంట్ డానియల్, వైస్ ప్రెసిడెంట్ విజయరేఖ నెట్‌బాల్ జట్టుకు శుభాకాంక్షలు తెలిపారు.

# హ్యాపీ న్యూఇయర్..

- మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావుకు శుభాకాంక్షల వెల్లువ



మాజీమంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావుకు హైదరాబాద్‌లో పూలమొక్క అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు, సంగారెడ్డి జిల్లా కురుమసంఘం అధ్యక్షుడు బూరుగడ్డ నగేశ్ తదితరులు.

కోహీర్, జనవరి1: మండలంలోని పీచెర్యాగడి ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘం చైర్మన్ స్రవంతిరెడ్డి సోమవారం హైదరాబాద్‌లో ఉన్న సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావుకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా హరీశ్‌రావుకు భగవద్గీత పుస్తకాన్ని సొసైటీ చైర్మన్ అందజేశారు.



మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావుకు భగవద్గీత పుస్తకాన్ని అందజేస్తున్న సొసైటీ చైర్మన్ స్రవంతిరెడ్డి

## క్యాలెండర్‌ను ఆవిష్కరించిన మాజీ మంత్రి

సిద్దిపేట, జనవరి 1: మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావును బీఆర్‌ఎస్ సిద్దిపేట నాయకులు మేర్గు మహేశ్, మున్సిపల్ కౌన్సిలర్ మల్లికార్జున్, బీఆర్‌ఎస్వీ నాయకులు పయ్యావుల శ్యామ్, దిలీప్‌రెడ్డి హైదరాబాద్‌లో కలిసి పుష్పగుచ్ఛం అందజేసి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా మేర్గు మహేశ్ రూపొందించిన క్యాలెండర్‌ను ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆవిష్కరించారు.



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే హరీశ్‌రావు, బీఆర్‌ఎస్ నాయకులు